



# జ్ఞాన యోగం


## విచారణ

## అత్మానాత్మ వివేకం








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

“దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం” అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన ‘ఇచ్ఛ’ (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. “నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది” అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓం

# ఆత్మానాత్మవివేకము

శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య

ప్రణీతము

నెల్లూరి యొద్దనుండు కోవూరిలో

ప్రబుద్ధాశ్రమముననుండు

కోవూరు పట్టాభిరామశర్మచే

నాంధ్రీకృతము

ఏలూరు మంజువాణీ ముద్రాక్షరశాలలో

ముద్రింపించి ప్రచురింపఁబడినది.

కాపీరైటు]    1919    [దీనివెల 2 అణాలు

శ్రీరామ.

# ఆత్మానాత్మవివేకము.

ఆత్మకు దుఃఖమేలకలిగినది? ఆత్మకు శరీరపరిగ్రహము వలన దుఃఖము గలిగినది. శరీరపరిగ్రహము దేనిచేతఁ గలుగుచున్నది? కర్మముచేత. కర్మము దేనివలన గలుగుచున్నది? రాగాదుల వలన. (రాగాదులనగా—రాగము, ద్వేషము, కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము, ఈర్ష్య, అసూయ, దంభము, దర్పము, అహంకారమునునవి.) రాగాదులు దేనివలనఁ గలుగుచున్న వనిన నభిమానము వలన గలుగుచున్నవి. అభిమానము దేనివలనఁ గలుగుచున్నది? అవివేకమువలన. అవివేకము దేనివలనఁ గలుగుచున్న దనిన నజ్ఞానము వలనఁ

గలుగుచున్నది. అజ్ఞానము దేనిచేతఁ గలుగుచున్నదనినచో నది దేనిచేతనుఁ బుట్టదు. అజ్ఞానమనాదియు ననిర్వచనీయమును. అజ్ఞానమువలన నవివేకము పుట్టుచున్నది. అవివేకమువలన నభిమానము పుట్టుచున్నది. అభిమానమువలన రాగాదులు పుట్టుచున్నవి. రాగాదులవలనఁ గర్మము పుట్టుచున్నది. కర్మమువలన శరీరపరిగ్రహము గలుగుచున్నది.

దుఃఖమెప్పుడు పోవును? శరీరపరిగ్రహము మొదలుచెడ నశించెనేని దుఃఖము నివర్తించును. 'మొదలుచెడ' ననుమాటయెందుకు? నిద్రావస్థ యందు దుఃఖము నివర్తించి నప్పటికిని తిరిగి మెలఁకువ గలుగు నమయమున నది పుట్టుచున్నందు వలన సుషుప్తియందు శరీరపరిగ్రహము

వాసనారూపమున నుండుచున్నది. అందువలన దానిని తొలఁగించుటకే 'మొదలుచెడ' నను పదము. మొదలుచెడ శరీరపరిగ్రహము మానె నేని దుఃఖమునకు నివృత్తి గలుగును. శరీర పరిగ్రహ మెప్పుడు మానును? మొదలుచెడఁ గర్మము నివర్తించెనేని శరీర పరిగ్రహ నివృత్తి గలుగును. కర్మ నివృత్తి యెప్పుడు గలుగును? మొదలు చెడ రాగాదులు నివర్తించెనేని కర్మని వృత్తి గలుగును. ఎప్పుడు రాగాది నివృత్తి యగును? మొదలు చెడ నభిమానము నివర్తించి నప్పుడు రాగాది నివృత్తి యగును. అభిమాన నివృత్తి యెప్పుడగును? మొదలు చెడ నవివేకము నివర్తించి నప్పు డభిమానము నివర్తించును. అవివేక నివృత్తి యెప్పుడగును? మొదలు

చెడ నజ్ఞానము నివర్తించి నప్పుడవివేక నివృత్తి యగును. అజ్ఞాన మెప్పుడు నివర్తించును? బ్రహ్మమును నాత్మయును నొక్కటేయను జ్ఞానము గలిగి నప్పుడు మొదలు చెడ నజ్ఞానము నివర్తించును.

సరేగాని, సంధ్యావందనాది నిత్యకర్మములు విధి విహితములగుటవలన వానిచేత నవిద్యా నివృత్తి గావచ్చునే-జ్ఞానములోనేమిపని? యందువేనిఁ గర్మములచే నవిద్యా నివృత్తి కాదు. అదియేలయనిన, కర్మమునకును నజ్ఞానమునకును విరోధములేదు. జ్ఞానమునకును నజ్ఞానమునకును విరోధము. కావున జ్ఞానము చేతనే యజ్ఞానమునకు నివృత్తి. ఆ జ్ఞాన మెట్లు కలుగుననిన విచారము చేతనే కలుగును. విచారము సేయ్యు నెవ్వఁ

డధికారి? సాధన చతుష్టయసంపన్నుఁడు. సాధన చతుష్టయమన నేది? నిత్యానిత్యవస్తువివేకము, ఇహాముత్రార్థ ఫల భోగవిరాగము, శమాది షట్క సంపత్తి, ముముక్షుత్వము ననునవి. నిత్యానిత్యవస్తువివేక మనగా—బ్రహ్మము సత్యము, జగత్తు మిథ్యయను నిశ్చయమే, ఇహాముత్రార్థ ఫలభోగవిరాగ మనగా—ఇచ్చట నీలోకమునందు దేహధారణమునకుఁ గావలసినంతకు మించిన స్రక్చందనవనితాది విషయములయందు కక్కిన కూటియందును మలమూత్రాదులయందును న్వలె నిచ్చలేకుండుట యిహాలోకఫలభోగ విరాగము; అచ్చట స్వర్గలోకమునందు రంభా సంభోగాది విషయములందును నట్లే యిచ్ఛలే కుండుట యముత్రఫలభోగవిరాగము. శమాది

షట్కమనగా—శమము, దమము, ఉపరతి,
తితిక్ష, సమాధానము, శ్రద్ధ యనునవి. శమ
మన నంతరింద్రియ నిగ్రహము; అంతరింద్రియ
మనఁగా మనస్సు. దానిని నిగ్రహించుట యన
గా శ్రవణము మొదలగునవి కాని విషయముల
నుండి దానిని మఱలించుట. దమమనగా శ్రవ
ణాదులయందుంచుట. ఉపరతి యనగా విహిత
కర్మములను విధ్యుక్తరీతినిఁ బరిత్యజించుటయు
శ్రవణాదులయందే యనురక్తి గలిగియుంచుట
యును. తితిక్షయనగా శీతోష్ణాదులోర్చుకొను
టయు దేహవిచ్ఛేదమొనర్చు పురుషుని నిగ్ర
హింపఁదగుశక్తియుండియు నట్టి పరాపరాధము
నోర్చుకొనుటయును.- సమాధానమనగా శ్రవ
ణాదుల యందుంచు మనస్సు వాసనావశమున

విషయములయందుఁ బోయినప్పుడెల్లను దోష దృష్టిచేదానిఁ నావిషయములనుండి మఱలించుట. శ్రద్ధయనఁగా గురు వేదాంత వాక్యముల యందత్యధికమగు విశ్వాసము ఇదేశమాదిషట్కమనఁబడునది. ముముక్షుత్వమనగా మోక్షము నందతితీవ్రమగు కోరిక. ఇది సాధనచతుష్టయ సంపత్తి. ఇదిగలవాఁడు సాధనచతుష్టయ సంపన్నుఁడు. వానికే యాత్మానాత్మవిచారము నందధికారము. అన్యునకులేదు. అట్టివాఁడాత్మానాత్మ విచారణమునే చేయవలసినది. బ్రహ్మచారికి వేదాధ్యయనమునకన్నను చేయఁదగినపని మఱియొకటి లేనియట్లు వానికినిఁ జేయఁదగిన పని మఱేమియునులేదు. గృహస్థులకు సాధనచతుష్టయసంపత్తి లేకున్నను నాత్మానాత్మవిచా

రము చేయుటచే దోషమేమియునులేదు. అంత యేకాదు. దానివలన వారికిమిగుల శ్రేయస్సును గలుగును. గురుశుశ్రూషవలన ప్రాప్తమైన భక్తి యుక్తమగు వేదాంతశ్రవణము ప్రతిదినమును చేయుట యనుబదికృచ్ఛ్రవ్రతము లొనర్చుటవలనఁ గలుగు ఫలము నిచ్చునని చెప్పఁబడియున్నది. ఇందువలన సందఱును నాత్మానాత్మ విచారమును చేయవలసినదని యేర్పడుచున్నది.

అత్మ యనఁగా స్థూల సూక్ష్మ కారణ శరీరములు మూడింటికిని వేఱై, పంచకోశములు గాక, యవస్థాత్రయ సాక్షియైయుండు సచ్చిదానందరూపుఁడు. అనాత్మ యనగా యన్ృతజడదుఃఖాత్మకమగు సమష్టివ్యష్టిరూప శరీరత్రయము. శరీరత్రియమనఁగా స్థూలశరీరము, సూక్ష్మ

శరీరము, కారణశరీరము ననుమూఁడుశరీరములు.

స్థూలశరీరమనగా- పంచీకృత మహాభూత ములవలననై, కర్మమువలనఁబుట్టి, జన్మాదిషడ్భావవికారరూపమై యుండునది. పంచీకరణము నందును నిట్లే చెప్పఁబడియున్నది. ఒక్కొక్క భూతమును రెండుపాళ్ళుచేసి యందు మొదటి పాలు తిరిగి నాలుగుపాళ్ళుచేసి యా నాలుగింటి ని తన్ను విడిచి మిగత నాలుగుభూతములలోని రెండవపాళ్ళలో కలుపుటచే నైదైదు లిరువది యైదు భాగముల కూడికయగు పంచీకృత మహాభూతములవలనఁ బుట్టి పూర్వకర్మార్జితమై సుఖదుఃఖభోగసాధనమైన యీశరీరమే స్థూల శరీరము. బాల్య కౌమార యావన వార్ధక్యాది వయోవస్థావిశేషములచే శిథిలమగు

నది యగుట నిది శరీర మనఁబడుచున్నది. దహ ధాతువు బూడిదగా చేయుటయందు వర్తిం చుం గాన నీ స్థూలశరీరము భస్మభావమును పొందునది యగుట దీనికి స్థూలదేహమనియుం బేరు. అట్లనినచోఁ గొన్ని దేహములు దహన ముచేయఁబడి భస్మమగుచున్నవి. మఱికొన్ని భూస్థాపితము లగుటవలన మన్నగుచున్నవే. అన్ని స్థూలదేహములును భస్మమగుచున్నవని వానికి దేహశబ్దప్రయోగ మెట్లొప్పుననిన వినుం. అన్ని స్థూలశరీరములును నగ్నిచేఁ గాల్పబడక పోయినను వానికి దాహ్యత్వము వేఱు విధము గాఁ గలుగుచున్నది - అవి యాధ్యాత్మికాధి భౌతి కాధిదైవికములను తాపత్రయ రూపమగు నగ్నిచేఁ గాల్పఁ బడుచుండుటంబట్టి వానికి

దేహాశబ్దము చెల్లుచున్నది. ఆధ్యాత్మికమనగా - ఆత్మ ననగా దేహము నధికరించి యుండునది యధ్యాత్మము - దానిచేఁ గలిగింపబడిన దుఃఖ మాధ్యాత్మికము—శిరోరోగాదికము. అధిభూతమనగా భూతము నధికరించి యుండునది. అధిభూతముచేఁ జేయఁబడునది యాధిభౌతికము. వ్యాఘ్ర తస్కరాదులవలనఁ బుట్టు దుఃఖము. ఆధిదైవికమనగా—దేవుని నధికరించి యుండునది యధిదైవము - అధిదైవముచేఁ జేయఁబడునది యాధిదైవికము - ఆ దుఃఖము పిడుగుపడుట మొదలగు వాని వలనఁ బుట్టునది.

సూక్ష్మశరీర మనగా—అపంచీకృతభూతకార్యము - పదునేడవయవములతోఁ జేరినది. ఇదే లింగశరీరము - ఆ పదునేడవయవము లేవి య

న్న — జ్ఞానేంద్రియములైదు - కర్మేంద్రియములైదు, ప్రాణాది వాయువులైదు, మనస్సు, బుద్ధి, యనునివి*. జ్ఞానేంద్రియము లేవి? శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణములు. ఇందు శ్రోత్రేంద్రియమనగా—చెవిగాక చెవి నిమిడియుండు నాకాశమునాశ్రయించి శబ్దమును గ్రహించు శక్తిగల యింద్రియము శ్రోత్రేంద్రియము. త్వగింద్రియమనగా—త్వక్కుగాక త్వక్కునాశ్రయించి సర్వశరీరమును వ్యాపించి స్పర్శగ్రహణశక్తిగల యింద్రియము త్వగింద్రియము. చక్షురింద్రియమనగా - కన్నుగాక కనుగ్రుడ్డు నాశ్రయించి కృష్ణ

---

*పదునేనను పక్షమున చిత్తాహంకారములు మనోబుద్ధులలోఁ గలిపి లెక్కచేయుచున్నారు. పక్షాంతరమున నివి వేఱుగా నిన్ని పందొమ్మిది యనుచున్నారు.

త్రాగ్రవర్తియై రూపాదులను గ్రహించుశక్తి గల యింద్రియము చక్షురింద్రియము. జిహ్వేంద్రియమనగా- నాలుకగాక కొననాలుకనుండి రసాదులను గ్రహించు శక్తిగల యింద్రియము జిహ్వేంద్రియము. ఘ్రాణేంద్రియమనగా- ముక్కుగాక కొనముక్కుననుండి గంధాదులను గ్రహించు శక్తిగల యింద్రియమని చెప్పఁబడుచున్నది. కర్మేంద్రియములేవి? వాక్పాణి పాదపాయూపస్థలనునవి. ఇందు వాగింద్రియమనగా- వాక్కుగాక ఎనిమిదిచోట్లనుండిశబ్దము నుచ్చరించుశక్తిగల యింద్రియము వాగింద్రియము. ఎనిమిది చోట్లనఁగా - హృదయము, కంఠము, శిరము, పెదవులు, నాసిక, దవడలు, దంతములు, నాలుక, యనునవి. పాణీంద్రియమనగా - చేయిగాక య

అచేతి నాశ్రయించి యిచ్చుట, పుచ్చుకొనుట, పట్టుట, యను నీపనులు చేయు శక్తిగల యింద్రియము పాణీంద్రియము. పాదేంద్రియ మనఁగా - పాదములుగాక యుఅకాలి నాశ్రయించి రాక పోకలు చేయు శక్తిగల యింద్రియము పాదేంద్రియము. పాయ్వింద్రియ మనగా - గుదముగాక గుదము నాశ్రయించి యుండి మలవిసర్జనముచేయుశక్తిగల యింద్రియము పాయ్వింద్రియము. ఉపస్థేంద్రియమనఁగా- నుపస్థగాక యోని ద్వారము నాశ్రయించి మూత్రశోణితశుక్లములను విడుచు శక్తిగల యింద్రియ ముపస్థేంద్రియము. ఇవి కర్మేంద్రియములని చెప్పఁబడుచున్నవి. అంతఃకరణ మనగా మనస్సు, బుద్ధి, చిత్తము నహంకారమునను నవి. మనస్సునకు స్థా

నము గళాంతరము - బుద్ధికి ముఖము - చిత్తము నకునాభి- అహంకారమునకు హృదయము. అంతఃకరణచతుష్టయమునకు విషయములు క్రమముగా సంశయనిశ్చయధారణాభిమానములు. ప్రాణాదివాయుపంచకమనఁగా - ప్రాణాపానవ్యానోదాన సమాన రూపములు - వానిస్థానవిశేషము లేవనిన - హృదయమున ప్రాణవాయువు, గుదమున నపానము, నాభిని సమానము, కంఠదేశమున నుదానము,సర్వశరీరమున వ్యాపించి వ్యానము నుండును. వానికి విషయము లేవనిన - ప్రాణ మూర్ధ్వగతి గలది, అపాన మధోగతి గలది, వ్యానము వ్యాప్తిగలిగినది, ఉదాన ముత్క్రాంతిచేయునది - సమానము సమముగా జేయునది. వాని కుపవాయువు లైదు. నాగ

కూర్మ కృకర దేవదత్త ధనంజయ వాయువులని వానిపేర్లు. వానికి విషయము లేవనిన - నాగ వాయువునకు దగ్గుట, కూర్మవాయువునకు ఱెప్ప లాఱ్చుట, కృకరవాయువునకు తుమ్ముట, దేవ దత్తవాయువునకు నావులించుట, ధనంజయ వాయువునకు మృతమైనను దేహమును విడువక పోషించుటయు విషయములని వేదవిదు లెఱుం గుదురు. ఈ జ్ఞానేంద్రియాదులకు వరుసగా నధి పతులు — జ్ఞానేంద్రియములకు దిక్కులు, వా యువు, సూర్యుఁడు, వరుణుఁడు, అశ్వినీదేవత లును ; కర్మేంద్రియములకు నగ్ని, యింద్రుడు, విష్ణువు, మృత్యువు, ప్రజాపతియును ; అంతః కరణ చతుష్టయమునకు చంద్రుడు, బృహస్పతి, క్షేత్రజ్ఞుఁడు, నీశ్వరుడును ; ప్రాణాదిపంచకము

నకు విశిష్టుఁడు, విశ్వకర్త, విశ్వయోని, యజుఁడు, జయుఁడును నధిష్ఠానదేవతలని మునీశ్వరులు చెప్పుదురు. ఇది యంతయును గలిసి లింగశరీరమనఁబడుచున్నది. ఇట్లే చెప్పబడియున్నది చూడుము.

శ్లో॥ పంచప్రాణమనోబుద్ధిదశేంద్రియసమన్వితం।
అపంచీకృతభూతోత్థంసూక్ష్మాంగంభోగసాధనం॥

అనఁగా పంచప్రాణమనోబుద్ధిదశేంద్రియములతోఁ గూడి యపంచీకృతభూతములవలనఁ బుట్టినది సూక్ష్మశరీరము. ఇది జీవునకు భోగసాధనము. లీనమైన విషయమును పొందించునది యను వ్యుత్పత్తిచేత నిదిలింగమనఁబడుచున్నది. లీనమగుదాని నిది యెట్లు పొందించుచున్నది? శ్రవణమననాదులచేతఁ బొందించుచున్నది - అ

నంగా, గుణితింపఁజేయుచున్నది. శిథిలమగునది గనుక శరీర మనువ్యుత్పత్తిచేత నిది శరీరమనఁబడుచున్నది. ఇదియెట్లు శిథిలమగుచున్నదనిన, నేను బ్రహ్మమైతినను బ్రహ్మాత్మైక్యజ్ఞానముచేత శిథిలమగుచున్నది. పెరుగుట భస్మమగుట యను 'దిహ' 'దహ' ధాతువుల వ్యుత్పత్తిచేత లింగదేహమునకు వృద్ధిపురస్సరమైన నాశము చెప్పఁబడుచున్నది. వృద్ధి యనఁగానెట్లు? పున్నమచంద్రునివలె పరిణమించుట. దాని సంకోచమే శిథిలమగుట.

కారణశరీరమనఁగా — ఈ శరీరద్వయమునకు హేతువును, ననాదియు, ననిర్వచనీయమును, నాత్మాభాసముతోఁ గూడినదియు, బ్రహ్మాత్మైక్యభావముచేత నివర్తించునదియునగు నజ్ఞానమే

కారణశరీర మనఁబడుచున్నది. ఇట్లే చెప్పఁబడి యున్నది చూడుము.

శ్లో. అనాద్యవిద్యాఽనిర్వాచ్యా కారణోపాధి రుచ్యతే। ఉపాధిత్రితయా దన్యమాత్మాన మవధారయేత్॥

అనఁగా నానాది, యనిర్వాచ్యము నగు నవిద్య కారణోపాధి యనంబడుచున్నది. ఈమూఁడుపాధులకన్న వేఱుగా నుండుదానిని నాత్మయని తెలిసికొన వలసినది. శిథిలముగునది యను వ్యుత్పత్తిచేత నిది శరీర మనఁబడుచున్నది. అదెట్లనిన - బ్రహ్మైక్యజ్ఞానముచేత నిది శిథిలమగుచున్నది. 'దిహ' 'దహ' యను ధాతువుల వ్యుత్పత్త్యర్థముచేత దీనికివృద్ధి పూర్వకమగు డీయము చెప్పఁబడుచున్నది.

ఈయనాత్మ యనృతజడ దుఃఖాత్మకమని గదా చెప్పబడినది? అనృత మనఁగా, కాలత్రయమునందును లేని వస్తువు. జడ మనఁగా- తననుగాని యన్యమునుగాని యెఱుఁగని వస్తువు. దుఃఖమనఁగా నప్రీతిరూపమైన వస్తువు- ఇదిసమష్టివ్యష్ట్యాత్మక మనిచెప్పఁబడినది. సమష్టియననేది? వ్యష్టియననేది? వనము సమష్టి- వృక్షము వ్యష్టియు, జనసమూహము సమష్టి యొక్కమనుష్యుఁడు వ్యష్టియునైనట్లనేక శరీరములు సమష్టి- యొక్కశరీరము వ్యష్టి.

అవస్థాత్రయ మనఁగా జాగ్రత్స్వప్నసుషుప్తులు. ఇంద్రియములచేవిషయములను గ్రహించుట జాగ్రదవస్థ. జాగ్రదవస్థలో ననుభవించిన విషయముల సంస్కారమువలనఁ బుట్టినది స్వప్న

ము. సర్వవిషయ జ్ఞానాభావముసుషుప్తి. జాగ్రత్తు,స్థూల శరీరము, వీనికభిమాని విశ్వుఁడు. స్వప్నము, సూక్ష్మ శరీరము, వీనికభిమాని తైజసుఁడు. సుషుప్తి, కారణ శరీరము, వీని కభిమాని ప్రాజ్ఞుఁడు.

పంచకోశములనఁగా-అన్నమయప్రాణమయమనోమయవిజ్ఞానమయానందమయము లనునవియైదు. అన్నమయకోశ మనగా నన్నవికారము, ప్రాణమయము ప్రాణవికారము, మనోమయము మనోవికారము, విజ్ఞాన మయము విజ్ఞాన వికారము, ఆనందమయ మానందవికారము. అన్నమయకోశమనబడునది యీస్థూలశరీరము. ఎట్లన, తలిదండ్రులన్నముఁదినగా నది శుక్లశోణితరూపము నొందును. వానిరెంఁడింటి కూడికచేతనే దే

హారూప మేర్పడుచున్నది. తిత్తివలె కప్పుకొని యుండునది యగుటచే దీనికిఁ గోశమనిపేరు- ఇది యన్నవికారమగుచు నాత్మను గప్పుచున్నది. ఎట్లనఁగా వేఱుపడని యాత్మను వేఱుపడ్డ వానివలెను, జన్మాది (జన్మ వృద్ధి పరిణ త్యపక్షయ వ్యాధి నాశములను) షడ్భావ వికారములు లేని యాత్మ నవి గలవానివలెను, తాపత్రయాదులు లేని యాత్మ నవిగలవానివలెను, వజ్ర కత్తినివలె, పొట్టు బియ్యమును వలె, పిండమును మాయు తిత్తివలె మఱుగు పఱచుచున్నది. ప్రాణమయ కోశమనగా- కర్మేంద్రియము లైదును ప్రాణాదు లైదు వాయువులు ననునీవన్నియుం గలిసి ప్రాణమయకోశ మనఁబడుచున్నది. అది ప్రాణ వికారమగుచుండ వక్తృత్వాది రహితుఁడగు నా

త్మను వ క్తనువలెను, దానాది రహితుడగు నా త్మను దాతనువలెను గమనాగమనశూన్యుఁడ గు నాత్మను గంతనువలెను, క్షుత్పిపాసాదిరహి తుఁడగు నాత్మను క్షుత్పిపాసాదులు గలవానివ లెను కనఁబడునట్లు కప్పుచున్నది. మనోమయ కోశమనగా జ్ఞానేంద్రియములైదును మనస్సును చేరి మనోమయ కోశమగుచున్నది. ఎట్లనిన న దిమనోవికార మగుచుండ సంశయాది రహితుఁ డగునాత్మని సంశయాది వంతునిగా, శోకమో హాది రహితుఁడగు నాత్మని శోకమోహాది స హితునిగా, దర్శనాది రహితుఁడగు నాత్మని ద ర్శనాదివంతునిగా నగపడునట్లావరించుచున్నది. విజ్ఞానమయకోశమనగా, జ్ఞానేంద్రియము లైదు ను బుద్ధియుంజేరి విజ్ఞానమయ కోశ మనఁబడు

చున్నది. ఇది విజ్ఞాన వికారమైయుండి కర్తగాని యాత్మను కర్తనుగాను, సవిజ్ఞాతుఁడగు నాత్మని విజ్ఞాతునిగాను, నిశ్చయరహితు నాత్మని నిశ్చయవంతునిగాను మాంద్యజాడ్యాది రహితుఁడగు నాత్మను మాంద్యజాడ్యాది సహితునిగాను నగపఱచుచుంగప్పచున్నది. ఆనందమయ కోశమనగా (ఇష్టార్థ దర్శన ప్రాప్త్యనుభవ జన్యములగు) ప్రియ మోద ప్రమోద వృత్తులు గలిగి యజ్ఞానప్రధానమగు నంతఃకరణమే యానందమయకోశము. ఎట్లనఁగా, ప్రియమోదప్రమోదరహితుఁడగు నాత్మను ప్రియమోదప్రమోదసహితునిగను, భోక్తగాని యాత్మను భోక్తనుగాను, పరిచ్ఛిన్నసుఖరహితు నాత్మను పరిచ్ఛిన్నసుఖ సహితునిగాను నగపఱచుచు నాచ్ఛా

దించు చున్నది. ఆత్మ శరీర త్రయ విలక్షణుఁ
డని చెప్పబడు చున్నాఁడు. ఎట్లన్న - శబ్దప్రయో
గము వలన, వస్తువిమర్శవలన, లోకప్రతీతి వల
నను నాత్మ శరీర త్రయ విలక్షణుఁడు. ఆత్మ
విలక్షణుఁడని యెట్లు తెలిసికొన వలసిన దన
గా- సత్తను శబ్ద మసత్తను శబ్దము గాదు.
అసత్తను శబ్దము సత్తనుశబ్దముగాదు.చిత్తను శ
బ్దముజడమను శబ్దముగాదు.జడమను శబ్దము చి
త్తను శబ్దముగాదు.సుఖమనుశబ్దము దుఃఖమను
శబ్దము గాదు.దుఃఖమనుశబ్దముసుఖమనుశబ్దము
గాదు. శబ్ద ప్రయోగమువలన నాత్మ శరీరత్రయ
విలక్షణుడగుట యిట్లు. ఇఁకను వస్తువిమర్శచేత
నాత్మ శరీరత్రయ విలక్షణుఁడని చెప్పఁబడుచు
న్నాఁడు. ఎట్లనగా, లేనివస్తు వున్నవస్తువుగాదు.

ఉన్నవస్తువు లేనివస్తువుగాదు. వేఱుసాధనమును కోరకయే తనంతట తాను ప్రకాశించునట్టి వస్తువు ప్రకాశించకుండు వస్తువు కాదు, ప్రకాశించకుండునట్టి వస్తువు వేఱుసాధన మపేక్షించకయే తనంతటతాను ప్రకాశించుచుండు వస్తువుకాదు. దుఃఖరూపమైన వస్తువు సుఖరూపమైన వస్తువు కాదు, సుఖరూపమైనవస్తువు దుఃఖరూపమైన వస్తువు కాదు. ఆత్మ వస్తువిమర్శనచే శరీరత్రయ విలక్షణుండగుట యీలాగునఁ జెప్పి లోకప్రతీతి చేత నాత్మ శరీరత్రయ విలక్షణుఁడని చెప్పఁబడు చున్నాఁడు. ఎట్లనిన — సత్యముగాఁ దోచు నది యసత్యముగాఁ దోచునది గాను, అసత్యముగాఁ దోచునది సత్యముగాఁదోచునదిగాదు. చిత్తుగాఁ దోచునది జడముగా దోచునదిగాదు,

జడముగాఁదోఁచునది చిత్తుగా తోఁచునదిగాదు సుఖముగాఁ దోఁచునది దుఃఖముగాఁ దోఁచునది గాదు, దుఃఖముగాఁదోఁచునది సుఖముగాఁ దోఁచునది గాదు. ఈ ప్రకారముగా నాత్మకు శరీర త్రయ విలక్షణత్వమునుఁజెప్పి యతనికి నవస్థా త్రయ సాక్షిత్వము చెప్పఁబడుచున్నది. ఎట్లన గా — జాగ్రదవస్థ వచ్చినది - జాగ్రదవస్థ వచ్చు చున్నది - జాగ్రదవస్థ రాబోవుచున్నది. స్వప్నా వస్థ వచ్చినది - స్వప్నావస్థ వచ్చుచున్నది - స్వ ప్నావస్థ రాబోవుచున్నది. సుషుప్త్యవస్థ వచ్చి నది - సుషుప్త్యవస్థ వచ్చుచున్నది - సుషుప్త్య వస్థ రాబోవుచున్నది యని యిట్లవస్థాత్రయ మును నాత్మ నిర్వికారుఁడై తెలిసికొనుచు న్నాఁడు; కావున నతఁడవస్థాత్రయ సాక్షి.

తరువాత నాత్మకుఁ బంచకోశ విలక్షణత్వమెట్లు చెప్పఁబడుచున్నదనిన దృష్టాంతరూపమున నది నిర్ణయము చేయఁబడుచున్నది. నాది యీ యావు, నాది యీ దూడ, నా కొడుకు వీఁడు, నాకూతు రిది, నాభార్య యిది, యనుచు నా లాటి పదార్థము గలవాఁ డాపదార్థముగాడు; వాఁ డాపదార్థములకంటెను వేఱైనట్లు నా యన్నమయకోశము, నా ప్రాణమయకోశముఁ నా మనోమయకోశము, నా విజ్ఞానమయకోశ ము, నా యానందమయకోశము నని యిట్లు పంచకోశములు గలవాఁ డాత్మ పంచకోశము లు గాడు - వానికంటె విలక్షణుఁడై సాక్షి య గును. ఇందుకు

“ అశబ్ద మస్పర్శ మరూప మవ్యయం

తథా౽రసం నిత్య మగంధవచ్చయత్।
అనాద్యనంతం మహతఃపరం ధ్రువం. "

ఆత్మశబ్దములేనిది-స్పర్శములేనిది-రూపములేనిది-అవ్యయము - రసములేనిది - నిత్యము - గంధముగలదిగాదు - అనాది - అనంతము - మహత్తునకన్న నవ్వలిది - ధ్రువము - అను నర్థము గల, యీ మొదలగు శ్రుతులు ప్రమాణములు. అందువలన నాత్మకు సచ్చిదానందరూపము చెప్పబడినది. సద్రూపత్వ మనఁగా - దేనిచేతను బాధింపఁబడక మూఁడుకాలములయందును నేకరూపముననుండుట. చిద్రూపత్వమనగా-వేఱుసాధన మపేక్షింపక తనంతటతాను ప్రకాశించుచుండునదియై తనయం దారోపింపఁబడిన సర్వపదార్థములనుఁ బ్రకాశింపఁజేయు వస్తు

క. కనఁదగు వినఁదగు నరయం
గనుఁదగు ధ్యానింపఁదగునుగదవెయాత్మనే
యని యాత్మా నాత్మ విమ
ర్శనమున శ్రుత్యర్థమెల్ల గ్రథితంబయ్యెన్.

తే. గీ. వేదభూమిచతుర్ముఖ విధుసమాంక
హాయనసంవత్సరమునగీర్వాణమునకు
బాలురకుఁగూడ దెలిసెడుపగదిఁ దెలుఁగు
వ్రాసె కోవూరి పట్టాభిరామశర్మ.

శ్రీగురుపాదుకార్పణమస్తు

సీ. శ్రీ శంకరాచార్యకృతి యిది యనియు ని
ట్లాంధ్రీకృతంబయ్యె ననియు నెఱిగి
లోకోపకారంబుగాకని యిది యచ్చు
వేయించి ప్రచురింప వేడిదాని
కగువిత్తము నొసంగినట్టి వివేకినుల్

దామరమడుగను గ్రామమందు
వసియించు శ్రీ తిరువెంగళప్ప కామమ్మయు
నామెపుత్రికయీశ్వరమ్మయగుట
తే. గీ. వీరికారోగ్య భాగ్యముల్ విమలయశము
భక్తి చిత్తవిశుద్ధియు పరమధర్మ
బుద్ధియుఁ బ్రసాదించి యాయుష్యంబుగనొసంగి
ప్రోచుఁగావుత పరమేశ్వరుండు కృపను.

స్వస్తి.